# దేవ దేవుల నమ్మకము



## యండమూరి వీరేంద్రనాథ్

# డేగ రెక్కల చప్పుడు

యండమూరి వీరేంద్రనాథ్

Kinige

DEGA REKKALA CHAPPUDU

By

YANDAMOORI VEERENDRANATH
36, U.B.I. Colony,
Road No. 3, Banjara Hills,
HYDERABAD - 500 034.
Ph. 924 650 2662
yandamoori@hotmail.com
www.yandamoori.com

SARASWATHI VIDYA PEETAM,
Kakinada - Samalkot Road,
MADHAVAPATNAM,
E.G.Dist. (A.P.)

Publishers :
NAVASAHITHI BOOK HOUSE
Eluru Road, Near Ramamandiram,
Vijayawada - 520 002.
Ph: 0866-2432 885
navasahithi@sancharnet.in

Printers:
Nagendra Enterprises
Vijayawada-2.
Cover Disign:
Giridhar
Vijayawada

This book is digitized and brought to you by Kinige.

© Author

© Yandamoori Veerendranath

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# ప్రారంభం

ఈ కథ మూడు అధ్యాయాలుగా సాగుతుంది. హీరో అఫ్ఘన్ దేశంలో ప్రవేశించటంతో నవల ప్రారంభం అవుతుంది. హీరో అసలు అక్కడికి ఎందుకు వెళ్ళవలసి వచ్చిందన్నది రెండో అధ్యాయం. మూడో అధ్యాయంతో నవల పూర్తవుతుంది.

నవల ప్రారంభానికి ముందే ఇంత వివరణ ఎందుకంటే-

మొదటి అధ్యాయం మొత్తం తాలిబన్ల చరిత్ర, అఫ్ఘన్ భౌగోళిక స్వరూపం మొదలైన వివరణలు వుంటాయి. కేవలం 'కథ'పై మాత్రమే ఉత్సాహం ఉన్న పాఠకులకు ఇది బోర్‌కొట్టవచ్చు. 'ఇది నవలా లేక చరిత్ర పుస్తకమా' అన్న సందేహం వారికి కలుగవచ్చు. అటువంటి వారు రెండో అధ్యాయం నుంచి చదవటం మంచిది.

మరి మొదటి అధ్యాయం ఎందుకు?

* * *

"ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహిస్తున్న నదులపేర్లు నాలుగు చెప్పండి."

"కృష్ణ... గో... గోదావరి... గోదావరి... ఆఁ... గంగ... కావేరి..."

"వద్దు. వదిలెయ్యండి. భారతదేశానికి అనుకుని వున్న దేశాలపేర్లు నాలుగు చెప్పండి..."

"శ్రీలంక..."

"మధ్యలో సముద్రం వున్నది. ఆనుకున్న దేశాల పేర్లు చెప్పండి."

"ఆఁ... ఆఁ... టిబెట్"

"అఫ్ఘనిస్తాన్"

“సారీ, అది మనకు ఆనుకుని లేదు. మధ్యలో పాకిస్తాన్ ఆక్రమించిన ఆజాద్ కాశ్మీర్ వున్నది.”

“ఆఁ... పాకిస్తాన్”

“కరెక్ట్”

“జపాన్, చైనా, రష్యా...”

ఇంటర్వ్యూల్లో మేము అడిగే ప్రశ్నలకి చాలామంది (పోస్ట్) గ్రాడ్యుయేట్లు చెప్పే సమాధానాలు ఇవి. మేము నిర్వహించే క్లాసుల్లో నూటికి 80 శాతం పిల్లలు తెలుగులో ఒక పద్యం చెప్పలేరు. మీ ఇంట్లో విద్యార్థులెవరయినా వుంటే పంచపాండవుల పేర్లు, ఆంధ్ర రాష్ట్రానికి ఆనుకుని వున్న ఇతర రాష్ట్రాల పేర్లు అడిగి చూడండి.

“ఉద్యోగం సంపాదించటానికి ఇవన్నీ తెలియాలా? సిలబస్‌లో వున్నవి చదవటానికే సమయం సరిపోవటం లేదు. పానిపట్టు యుద్ధం ఎప్పుడు జరిగింది? ఆక్సిజెన్ తయారీలో కెటలిస్ట్ అంటే ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు మీకు మాత్రం తెలుసా?” అంటే జవాబు చెప్పటం కష్టం.

బాంధవ్యాలు, సస్పెన్స్, ప్రేమ, కలల అమ్మకం, కామెడీ, మంత్ర తంత్రాలు వంటి ఇతివృత్తాలతో రచనలు చేసి పాఠకుల్ని మెప్పించటం సులభం. చరిత్ర, సైన్సు ఆధారంగా వ్రాసిన కాసనోవా-99, ప్రార్థన, చీకట్లో సూర్యుడు లాంటి రచనలు కమర్షియల్‌గా హిట్ కాకపోవటానికి కారణం అదే.

అయినా ఈ కథాంశం స్వీకరించటానికి కారణం, యువతలో, చుట్టూ వున్న పరిస్థితులపట్ల అవగాహన కల్పించటం. తాలిబన్లు ఎవరు? 9/11న ఏం జరిగింది? కాశ్మీర్‌కీ అల్-కాయిదాకి ఏమిటి సంబంధం? ఇలాంటి విషయాలు తెలుసుకోవటం మంచిది కదా!

అంతేకాదు.

చాలామందికి తెలియని విషయాలు ఇంకా చాలా వున్నాయి. కాశ్మీర్‌లో శాంతికోసం భారతదేశం ఏడాదికి 500 కోట్లు ఖర్చు పెడుతుంది. అదే కాశ్మీర్‌లో 'అశాంతి' కోసం పాకిస్తాన్ వందకోట్లు ఖర్చుపెడుతుంది. ఈ డబ్బులో పాతికశాతం రెండు దేశాల ఆర్మీ ఆఫీసర్ల జేబుల్లోకి, మధ్యవర్తులకీ, అలజడిదార్లకీ చేరుతుంది. అందుకని కాశ్మీర్ సమస్య తేలటం కొందరికి ఇష్టం లేదు. మీకు తెలుసా? సరిహద్దు వాకిళ్ళు తెరిచి, మిలిటెంట్స్‌ని లోపలికి చూసీ చూడనట్టు వదిలెయ్యటానికి, పాకిస్తాన్ ప్రభుత్వం భారత సెక్యూరిటీ గార్డ్స్‌కి అరగంటకి ముప్పై లక్షల రూపాయలిస్తుంది. దేశంకన్నా వ్యక్తిగత లాభం ముఖ్యమనుకునే లంచగొండుల గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటే సంజయ్‌దత్ నటించిన 'లమ్హా' (The Untold Story of Kashmir) అన్న చిత్రం చూడండి.

ఇక కథాంశానికొస్తే ఈ నవలలో కొన్ని యదార్థ సంఘటనలూ, కొన్ని కల్పితాలూ కలిపి మిళితం చేయటం జరిగింది. షఫీ, బిన్‌లాడెన్ లాంటి పాత్రలు యదార్థం. సారంగపాణి, బుకారీ కల్పితం. అదేవిధంగా గోకుల్‌ఘాట్, నల్ల ఎడారి మొదలైనవి యదార్థం. అక్కడ ఎడారిలో అణుబాంబు, రిసెర్చి సెంటరు మొదలైనవి కల్పితం. ఇలా సగం ఫిక్షన్, సగం యదార్థ పాత్రల చరిత్రల మిక్స్‌తో వచ్చిన నవలలు తెలుగులో అరుదు. అదేవిధంగా పెషావర్, అఫ్ఘన్ పర్వత శ్రేణులు, అక్కడి గిరిజనులు మొదలైన వాటిని సహజ వాతావరణం కోసం స్వీకరించటం సంభవించింది.

అదేవిధంగా ఖాలా-ఇ-జంగ్ సంఘటన నిజంగానే జరిగింది. 2001 డిసెంబర్‌లో జరిగిన ఈ మారణహోమంలో దాదాపు 500 మంది మరణించి, మిగిలిన 86 మంది తాలిబన్లు లొంగిపోయారు. కొందరు అమెరికన్, అఫ్గాన్ అధికారులు కూడా చనిపోయారు. దాదాపు మూడు రోజులపాటు ఈ సంగ్రామం జరిగింది. మరణించిన తాలిబన్లను అఫ్గాన్లు లూటీ చేశారు. చివరికి శవాల నోళ్లలో అరుదుగా ఉండే బంగారుపళ్లను కూడా దొంగిలించారు. ఆ సంఘటనను ఈ రచనలో యధాతధంగా వాడటం జరిగింది.

ఈ రచనలో తాలిబన్ల ఫిలాసఫీ చదువుతూంటే ‘వారు చెప్పేదంతా నిజమే కదా’ అన్న ఫీలింగ్ కలుగుతుంది. అందుకనే దాన్ని యథాతథంగా వాడుకోవటం జరిగింది. చరిత్ర పట్ల అంత ఉత్సాహం లేని పాఠకులకు ఈ చర్చలు మొదటి అధ్యాయంలో కాస్త విసుగు కలిగిస్తాయి.

‘రచయిత స్వేచ్ఛ’ అని వుంటుంది. నమ్మశక్యం కాని అభుత కల్పనలు వ్రాయవలసి వచ్చినప్పుడు దానిని వాడతారు. ఈ రచన తాలూకు నాటకీయమైన సంఘటనల్లో దాన్ని కాస్త వాడుకోవటం జరిగింది. ‘నల్ల ఎడారి నుంచి కార్గిల్ వరకూ ఎక్కడా ఆగకుండా హెలికాప్టర్ రాగలగటం, ప్రపంచానికి తెలియకుండా కాస్పియన్ సముద్రం పక్కన అల్-కాయిదా అణుబాంబ్ రిసెర్చ్ సెంటర్ స్థాపించటం’ ఇలాంటివి స్వేచ్ఛకు ఉదాహరణలు.

అసలు యుద్ధాలెందుకు జరుగుతాయి? సరిహద్దు గొడవల దగ్గిర్నుంచి, మనిషి తన స్వేచ్ఛ కోసం జరిపే పోరాటం వరకూ ఏదైనా కారణం కావొచ్చు. దాదాపు వంద సంవత్సరాల క్రితం ఒక చిన్న గొడవలో ఒకర్ని మరో యువకుడు చంపెయ్యటం వలన మొదలైన యుద్ధంలో దాదాపు కోటి మంది పైగా మరణించారంటే నమ్మగలరా?

1914లో ఫ్రాంజ్ అనే ఆస్ట్రియా దేశపు రాకుమారుడు ఒపెన్ టాప్ కార్‌లో వెళ్తుండగా ఒక సెర్బియా దేశపు యువకుడు అతడిని కాల్చి చంపటం వల్ల మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. ప్రపంచ దేశాలన్నీ దాదాపు రెండు పక్షాలుగా విడిపోయాయి. అందులో ఓడిపోయిన జర్మనీ తిరిగి కొన్ని సంవత్సరాలకి రెండో ప్రపంచ యుద్ధానికి కాలు దువ్వింది. అందులో 6 కోట్ల మంది మరణించారు. ఆ రోజుల్లో రైలు, ట్రక్కు సౌకర్యాలు లేని దేశాలు, అప్పటికప్పుడు సైనికుల్ని సరిహద్దులకి తరలించటం కోసం ప్రైవేటు టాక్సీలు వాడారట. హిట్లర్ జర్మనీలో జన్మించకపోయివుంటే ప్రపంచం మరోలా వుండేది.

ఇలాంటి చరిత్ర అంతా ఈనాటి పాఠకులకి ఎలా తెలుస్తుంది? ఇదంతా ఒక పుస్తకంగా వ్రాస్తే ఎవరూ చదవరు. బోరు. కాబట్టి ఇలాంటి ఫిక్షన్ నవలల్లో ఆ చరిత్రని చొప్పిస్తే కొంతవరకయినా యువతకి దీనిపట్ల అవగాహన కలుగుతుందని ఆశ. నవల తాలూకు కథ 'బిగువు'ని ఇది కాస్త తగ్గించినా, ప్రతి విషయాన్నీ కమర్షియల్‌గానే చూడలేము కదా.

ఈ నవల చివర్లో 'మంగళ్ కాహళ' అని వాడటం జరిగింది. 'కాహళ' అన్న పదానికి మూడు అర్థాలున్నాయి. అప్సరస, పెళ్ళయి పోయినది, ఎండిపోయినది అన్నవి. ఈ కథ చివరిలో మూడు మలుపులకూ సరిపోయే ఒకే ఒక చక్కటి పదం ఇది. మంగళ కాహళి అన్న పదాన్ని దేవులపల్లి వారు వాడేవారు. అదేవిధంగా ఈ కథలో ఆటంబాంబు విస్ఫోటన వర్ణన చేయవలసి వచ్చినప్పుడు, ఆదికవి నన్నయ్య మహాభారతములోని ఒక పద్యము స్ఫూర్తిగా తీసుకోవటం జరిగింది. రాయలసీమని వర్ణించే పద్యమూ, ఈ నవలలోని ఆఖరి వాక్యమూ మాత్రము మా తండ్రిగారి "ఆ సమాధులలో..." అనే ఖండ కావ్యములోనివి. తెలుగుని పూర్తిగా మర్చిపోతున్న ఆధునిక యువతకి పద్యంలోని సొగసుల్ని తెలియ జెప్పాలన్న తపనే ఈ టెర్రరిజం కథలో కవిత్వం మేళవింపుకి కారణం.

ఈ నవల సాక్షిలో సీరియల్‌గా వస్తున్నప్పుడు ఏ వారానికావారం కొందరు పాఠకులు విశ్లేషణ జరుపుతూ ప్రోత్సహించారు. మరి కొందరు చిన్న చిన్న పొరపాట్లు ఎత్తి చూపారు. అదే విధంగా ఫన్‌డే ఇన్‌ఛార్జి ఎడిటర్ పూడూరి రాజిరెడ్డి సలహాలిస్తూ వచ్చారు. అందరికీ కృతజ్ఞతలు.

**యండమూరి వీరేంద్రనాథ్**

ఈ సీరియల్ సాక్షిలో పూర్తయిన నెలరోజులకు (ఇది నవల రూపంలో రావటానికి కొన్ని రోజుల ముందు) పాకిస్తాన్‌లోని ఒక రహస్య స్థావరంపై అమెరికా చేసిన దాడిలో లాడెన్ మరణించాడు. అల్-కాయిదా సంస్థకి ఇది పెద్ద దెబ్బ. అంతేకానీ అది అంతంకాదు. ప్రపంచం వున్నంతకాలం టెర్రరిజానికి అంతం వుండదు.


Uzbekistan
Kyrgyzstan
Turkmenistan
Tajikistan
Black desert
Pak occupied
(Azad) Kashmir
Kabul
Afghanistan
CHINA
Iran
Srinagar
Lahore
Pakistan
Nepal
Delhi
Bhutan
Karachi
Ahmedabad
India
Oman
Mumbai
Pune
Hyderabad
Chennai
Bengaluru

# మొదటి అధ్యాయం

"నీ పేరు?"

"అల్-కతబ్-ఫక్తూన్" అన్నాడు రామకృష్ణశాస్త్రి.

టేబుల్ దగ్గర కూర్చున్న వ్యక్తి రామ్‌ని పరికించి చూశాడు. ఆరడుగుల ఎత్తు, పొడవైన గడ్డం, తైల సంస్కారం లేని జుట్టు, మాసిన షేర్వాణి...

"పత్తా?"

అఫ్ఘన్ సరిహద్దుల్లో పాస్‌పోర్ట్‌ని పత్తాలంటారు. శాస్త్రి అందించాడు. దానిలోని ఫోటోని పరిశీలనగా చూస్తూ, "ఒరిజనలేనా?" అని అడిగాడు.

"కాదు"

"ఎక్కడ తయారు చేసి ఇచ్చారు?"

"కాసర్‌గాడ్"

నకిలీ పాస్‌ఫోర్టులకి బెల్జియం ప్రసిద్ధి. గత సంవత్సరం 19,000 పాస్‌పోర్టులు 'అంతర్ధానం' అయ్యాయని ఆ దేశ ప్రధాని స్వయంగా అంగీకరించారు. చిత్రమేమిటంటే ఈ మాఫియా - చీకటి ప్రపంచం రాజ్యమేలే బురుండీ, సోమాలియా లాంటి దేశాల్లో లేదు. ప్రపంచంలో కెల్లా అద్భుతంగా, అసలేమీ అనుమానం రాకుండా నకిలీ పాస్‌పోర్టులు తయారుచేసే మాఫియా, భారతదేశపు కర్ణాటక - కేరళ సరిహద్దుల్లో ఉంది. పాకిస్తాన్, మక్కా, జరూసలేం లాంటి దేశాల్లో పుణ్యక్షేత్రాలకి వెళ్లివచ్చిన భారతదేశపు పేద వృద్ధులు, జీవితంలో మరి వాటి అవసరం రాదు కాబట్టి, తమ పాస్‌పోర్టులని ఈ కాసర్‌గాడ్ మాఫియాకి అయిదువేల రూపాయలకి అమ్మేస్తారు. నకిలీ పత్రాలు కావలసినవారు పాతికవేలిస్తే, ఫోటోలు మార్చి అందజేస్తారు. కేరళ సరిహద్దుల దగ్గర జరిగిన మంగళూరు -

సౌదీ అరేబియా విమాన ప్రమాదంలో దొరికిన 160 పాస్‌పోర్టులలో పది నకిలీవి అంటేనే ఈ విషయం అర్థమవుతుంది.

"ఎక్కణ్నుంచి వస్తున్నావ్?"

"పెషావర్ పాకిస్తాన్. ఆర్నెల్లు పెషావర్‌లో ఉన్నాను."

టేబుల్‌కి అవతలివైపు కూర్చున్న రెండోవ్యక్తి రామ్‌వైపు అనుమానంగా చూస్తూ "పెషావర్‌లో ఎక్కడున్నావ్?" అని అడిగాడు.

"ఖిస్సా ఖవానీ బజార్. తివాచీలకి ప్రసిద్ధి. అక్కణ్నుంచి ఖైబ్తార్స్ పాస్ గుండా కొంతదూరం లారీమీద, కొంత ఒంటె మీద వచ్చాను. రైఫిల్ నుంచి రాకెట్ లాంచింగ్ వరకూ అనుభవం ఉంది" అడగబోయే అన్ని ప్రశ్నలకూ సమాధానం అన్నట్టు చెప్పేశాడు.

మొదటి వ్యక్తి తలెత్తి ఫస్తో యాసలో కఠినంగా, "మరీ స్మార్ట్‌గా ఉండకు. ఇండియాలో చెల్లుతుంది. ఇక్కడ ప్రాణాలు పోతాయి" అన్నాడు. రామ్ మాట్లాడలేదు.

"ఇక్కడ అఫ్ఘనిస్తాన్‌లో... అందులోను తాలిబన్ సైన్యంలో ఎందుకు పని చేద్దామనుకుంటున్నావ్?"

"ఇక్కడి మతాన్నీ, నియమాల్నీ, కఠినమైన చట్టాల్నీ మా దేశంలో స్థాపించటం కోసం."

ఆ మాటలకి ఎదురుగా ఉన్న ఇద్దరూ తలెత్తి చూశారు. రామ్ మొహం అభావంగా ఉంది.

"మీ దేశం కోసం మా దేశపు సైనికుడిగా చేరతావా?" వారిలో ఒకరు అడిగారు.

"**నేను దేశాల తరఫున పోరాడను. భగవంతుని తరఫున పోరాడుతాను.** దేవుడి మతాన్ని నిరసించే వారితో పోరాడుతాను. అఫ్ఘన్‌లో తాలిబన్లు చేస్తున్నది అదే. వారికి నా

వంతు తోడ్పడటానికి వచ్చాను. ఇక్కడి పోరాటాన్ని నా దేశానికి తీసుకువెళ్లాలి. నన్ను అల్ అజమ్ బుకారీ పంపారు. నా ఆశయం ఆయనకి తెలుసు.”

బుకారీ పేరు వినగానే వారి మొహంలో మార్పు కనపడింది. రైల్లో సాధారణంగా ప్రయాణించే వ్యక్తి ‘నేను మహాత్మాగాంధీ మనవణ్ని’ అని మాటల సందర్భంగా చెప్తే కలిగే విస్మయం లాంటిది అది. “బుకారీ అంటే... షేక్...?” అంటూ సగంలో ఆపాడు.

రామ్ అవునన్నట్టు తలూపాడు. బిన్ లాడెన్‌ని గౌరవంగా ‘షేక్’ అని పిలుస్తారు. లాడెన్ నమ్మకమైన సైనికాధికారుల్లో బుకారీ ఒకరు.

టేబుల్ దగ్గర కూర్చున్న వ్యక్తి కాగితం మీద ఏదో రాసి అందిస్తూ “కాంధహార్ వెళ్లగానే ఈ కాగితం చూపించు. ఏం చెయ్యాలో అక్కడ చెప్తారు” అన్నాడు.

రామ్ ముందుకు నడిచి అక్కడున్న ట్రక్ దగ్గరకు చేరుకున్నాడు. అందులో అప్పటికే ముప్పైమంది దాకా ఉన్నారు. రామ్‌తో పాటు మరో నలుగురు ఎక్కగానే ట్రక్ కదిలింది. అరగంట తరువాత పాక్-అఫ్ఘన్ సరిహద్దు దాటింది. ఆ సరిహద్దు రేఖని ‘డ్యూరెండ్ లైన్’ అంటారు. ప్రపంచంలోకెల్లా భయంకరమైన ఫక్తూన్ తెగల మధ్య నుంచి ఆ రేఖ వెళ్తుంది. ఆ తెగలు ఎంత భయంకరమైనవంటే అటు అఫ్ఘన్ ప్రభుత్వంగాని, ఇటు పాక్ ప్రభుత్వం గాని వారి సామాజిక, మత సంబంధిత ఆచారాల్లో వేలుపెట్టే ధైర్యం చెయ్యలేవు.

ఆ ట్రక్‌లో వున్న ముప్పైమంది వ్యక్తులు దొంగచాటుగా ఎందుకు అఫ్ఘన్‌లో ప్రవేశిస్తున్నారో తెలియాలంటే, గత పాతిక సంవత్సరాల చరిత్ర తెలుసుకోవాలి.

* * *

ఒకప్పుడు రష్యన్లు ఆఫ్ఘన్‌ని ఆక్రమించుకుని రాజ్యమేలారు. అది అమెరికాకి నచ్చక, ఆఫ్ఘన్ పక్క దేశమైన పాకిస్తాన్‌ని ప్రోత్సహించింది. తన వంతు ధర్మంగా పాకిస్తాన్, ‘తాలిబాన్’ అనే విప్లవకారుల సహాయంతో ఆ దేశంలో అలజడులు రేపింది. తాలిబన్ల

సాయంతో, రష్యన్లకి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం జరిపింది. ఇదొక తలనొప్పి వ్యవహారంగా పరిణమించటంతో, వారి ఖర్మానికి వారిని వదిలేసి రష్యన్లు ఆ దేశాన్ని వదిలేసి వెళ్ళిపోయారు. పాకిస్తాన్ ప్రభుత్వ సాయంతో తాలిబన్లు అధికారంలోకి వచ్చారు.

రాజ్యాధికారం చేపట్టిన తాలిబన్లు మతఛాందస వాదులు. వారి దృష్టిలో మతం తప్ప ఈ ప్రపంచంలో మరొకటి లేదు. ఉండకూడదు. వారికి తెలిసినవి రెండే. ఆకలి, అసహనం. తెలియనివి రెండే. విశ్రాంతి, శత్రువు పట్ల జాలి.

వారి నియమాలు కఠినం. అధికారంలోకి రాగానే దేశంలో వుండే ఆడపిల్లల నందిరినీ చదువు మాన్పించారు. ఉద్యోగాల నుంచి తొలగించారు. హిందూ దేవాలయాల్నీ, బౌద్ధ స్థూపాల్నీ నిర్ధాక్షిణ్యంగా కూలగొట్టారు. వారి ఉద్దేశ్యంలో ఈ ప్రపంచంలో అన్ని బాధలకూ, లంచాలకూ, డబ్బు కక్కుర్తికీ, ఆశకూ... అన్నిటికీ రెండే కారణాలు. స్త్రీ పట్ల కోరిక, ఐశ్వర్యం పట్ల వ్యామోహం..! ఆ రెండిటి పట్లా మోజు వీడమని వారి సిద్ధాంతం చెపుతుంది.

ఆకాశంలో గాలిపటం ఎగరెయ్యటం భగవంతుడిని పరిహసించటమే. అందువల్ల ఆ దేశంలో పతంగులు నిషిద్ధం. చదరంగం జూదంతో సమానం. కాబట్టి ఆ దేశంలో చెస్ ఆడకూడదు. ధూమపానం, సినిమా చూడటం, టీవీ వీక్షణం, మ్యూజిక్ వినటం లాంటి వ్యామోహాలకీ కఠిన శిక్ష.

స్త్రీ యొక్క అందమూ, సహచర్యమూ పురుషుడిలో రాక్షసుడిని నిద్ర లేపుతుంది. అందువల్ల పురుషుడితో పాటు చదువుకీ, ఉద్యోగానికీ స్త్రీ అనర్హురాలు. బురఖా లేకుండా సంచరించరాదు. ఎత్తు చెప్పులు వేయరాదు. గోళ్లరంగులు వాడరాదు. పరాయి పురుషుడితో కలిసి తిరగాదు. పురుషుడు వాహనం నడుపుతూ వుంటే, వదిన గానీ మరదలు గానీ పక్కసీట్లో కూర్చోరాదు. ప్రజలు మత్తుకి దూరంగా ఉండాలి. పురుషులు గెడ్డం గీయరాదు. సంగీత వినోదాలకు దూరంగా ఉండాలి. మెరుపు దుస్తులు ధరించరాదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1211**

* * *

**Read other books of Yandamoori Veerendranath @**

http://kinige.com/kbrowse.php?via=author&id=355